# కలెక్టర్ ను కలిసిన టెస్కాబ్ వైస్ చైర్మన్కొత్తకుర్మ సత్తయ్య



తుర్కయంజాల్ సాయి సూర్య : ఆదిబట్లలో
డీసీసీబీ ప్రధాన కార్యాలయ భవన నిర్మాణానికి ప్రభుత్వం ఎకరం భూమి కేటాయించడంతో గురువారం టెస్కాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞ తలు తెలిపారు. కార్యక్రమంలో సీఈఓ భాస్కర సుబ్రహ్మణ్యం, జీఎం ప్రభా కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను కలిసిన టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య

తుర్కయంజాల్ సాయి సూర్య : ఆదిబట్లలో
డీసీసీబీ ప్రధాన కార్యాలయ భవన నిర్మాణానికి ప్రభుత్వం ఎకరం భూమి కేటాయించడంతో గురువారం టెస్కాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞ తలు తెలిపారు. కార్యక్రమంలో సీఈఓ భాస్కర సుబ్రహ్మణ్యం, జీఎం ప్రభా కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తుర్కయంజాల్ రైతు సేవ సహకార సంఘాన్ని సందర్శించిన ఒడిశా నేతలు.



తుర్కయంజాల్, సాయి సూర్య :
తుర్కయంజాల్ రైతు సేవ సహకార సంఘాన్ని ఒడిశాలోని రైడ జిల్లా నుంచి వచ్చిన 15 రైతు సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా టెస్కాబ్ వైస్ చైర్మన్, ఎఫ్ఎస్సీఎస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య వారికి సంఘం పనితీరును వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న తుర్కయంజాల్‌లోని రైతు సేవా సహకార సంఘం పనితీరు బాగుందని ఒడిశా నేతలు సత్తయ్య కు అభినందనలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, డైరెక్టర్లు సామ సంజీవరెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, సంఘం సీఈవో వై.రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్ముడికి గవర్నర్ జిష్ణుదేవ్, సిఎం రేవంత్ నివాళి

హైదరాబాద్, ప్రజాకోట న్యూస్
జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పలువురు ప్రముఖులు నివాళి అర్పించారు. గ్రామస్థాయి నుంచి రాజధాని వరకు బాపూకు నివాళి అర్పించారు. ఈ క్రమంలో హైదరాబాద్ బాపుఘాట్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ,పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,డీజీపీ జితేందర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, ఉన్నతాధికారులు నివాళులు అర్పించారు. బాపూఘాట్ చేరుకున్న వీరంతా బాపూ విగ్రహం వద్ద పూలు అర్పించి నివాళి అర్పించారు. సర్వమత ప్రార్ధనలు సాగాయి. దేశం కోసం ప్రాణాలు అర్పించిన పలువురు ప్రముఖుల త్యాగాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

